కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 26, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# ఖమ్మంలో ప్రియాంక గాంధీ రోడ్ షో అదుర్స్..

- తెలంగాణ ప్రచారంలో సరికొత్తగా ముందుకు సాగిన ప్రియాంక గాంధీ
- ఆదివాసుల, గిరిజనులు, దళితులు, వికలాంగులతో, మైనారిటీ పాపతో చిన్న ఇందిరమ్మ



ఖమ్మం

**బ్యూరో, కెరటం న్యూస్:** శనివారం ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ ఖమ్మం జిల్లాలో నిర్వహించిన రోడ్ షోకు విశేష ఆదరణ లభించింది. తొలుత ఖమ్మం నుంచి ప్రారంభమైన ప్రియాంక గాంధీ రోడ్ షో పాలేరు, మధిర, నియోజకవర్గాల్లో కొనసాగింది. ఆయా నియోజకవర్గాల్లో ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి ప్రియాంకను చూసేందుకు పోటీపడ్డారు. ఆమెతో కరచాలనం చేసేందుకు ప్రయత్నించారు. ప్రియాంక గాంధీతో పాటు ఖమ్మం ఎన్నికల ప్రచారంలో సిఎల్పీ నేత మధిర శాసనసభ అభ్యర్థి భట్టి విక్రమార్క, ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, జిల్లా కాంగ్రెస్స్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి..

ఖమ్మం జిల్లాలో మిగతా 2లో..



# నాయకుడు ఎలా ఉండాలో నేను చూపించా..

- గత ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రుల కంటే నేను విభిన్నమైన వ్యక్తిని..
- ప్రభుత్వ పథకం అందని గడప లేదు..
- మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే..
- పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ
- కందాళకు గజమాలతో సత్కారం

2వ పేజీలో..



# ఖమ్మంలో ప్రియాంక గాంధీ రోడ్ షో అదుర్స్..

(మొదటి పేజీ తరువాయి..)

కొనసాగిన ప్రియాంక గాంధీ రోడ్ షో కాంగ్రెస్ శ్రేణులకు అత్యంత ఉత్సాహాన్ని ఇచ్చిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. కల్లూరు, పాలేరు ఖమ్మంలో జరిగిన రోడ్ షోలో ప్రియాంక గాంధీ సరికొత్త విధానంలో ముందుకు దూసుకెళ్లారు. ప్రియాంక గాంధీ రోడ్ షో ఖమ్మం కాంగ్రెస్ పార్టీకి దశ దిశను చూపింది. ప్రియాంక గాంధీ రోడ్ షో చూసిన వారికి ఎవరికైనా ఆమెలో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ తప్పకుండా కనిపించే ఉంటుంది. ఇందిరా గాంధీ తరహాలోనే ప్రియాంక గాంధీ ఖమ్మం జిల్లాలో పర్యటన కొనసాగింది. ఇందిరాగాంధీ తరహాలోనే దళిత, గిరిజన, ఆదివాసి, ముస్లిం, సహా అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని వారితో మమేకం అవుతూ ముందుకు కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ అంటేనే సకల జనులు సకల ప్రజల సమ్మేళనం, సర్వ కులమతాల కలయిక అని చేతల్లో చూపించింది. ఖమ్మం జిల్లా వేదిక కావడం గమనార్హం. చిన్న ఇందిరమ్మ పర్యటనలతో ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఉరకలెత్తాయి. కాంగ్రెస్ పార్టీకి సరికొత్త జవసత్వాలు కల్పించే లాగా ప్రియాంక గాంధీ పర్యటనలో గిరిజన నృత్యాలు ఆదివాసీలతో స్టెప్పులు, మైనారిటీ పాపని ముద్దాడి అలరించుకుంటు కొనసాగిందని విమర్శకులు సైతం ప్రశంసిస్తున్నారు.



# కాంగ్రెస్‌దే అధికారం..

- బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం వేర్వేరు కాదు ఒక్కటే
- పాదయాత్ర చేసిన భట్టిని అభినందిస్తున్న
- మధిరకు రావడం చాలా సంతోషంగా ఉంది

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బీజేపీ, బీఆర్ఎస్ ఎంఐఎం పార్టీలు వేరు వేరు కాదని ఈ మూడు పార్టీలు ఒకటేనని, ఈ మూడు పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మధిర పట్టణంలోని పిఎన్ఆర్ గార్డెన్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు హాజరై మధిర అభ్యర్థి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. బహిరంగ సభలో ప్రజల ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ రాష్ట్రంలో బిజెపి ఏమీ లేదన్నారు. టిఆర్ఎస్ కి మద్దతు ఇవ్వడానికి బిజెపి చూస్తున్నదని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఢిల్లీలో బిజెపికి మద్దతు ఇస్తున్నదని బిజెపి ఇక్కడికి వచ్చి టిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నదని వీరిద్దరికి ఎంఐఎం పార్టీ మద్దతుగా ఉన్నదని అన్నారు. ఈ మూడు పార్టీలు ఒకవైపు ఉంటే కాంగ్రెస్ మాత్రం ప్రజల వైపు ఉన్నదని వెల్లడించారు. ఎంఐఎం పార్టీ మిగతా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో 39 స్థానాలకు పైగా అభ్యర్థులను పోటీలో నిలపగా తెలంగాణలో కేవలం ఎనిమిది స్థానాలకే పరిమితమై బహిరంగంగా బిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నట్లు చెప్పిన విషయాన్ని మైనార్టీ సోదరులు గ్రహించాలని కోరారు. బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం కలిసి ఒక పక్కన ఉన్న కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని తెలంగాణలో ప్రజారాజ్యం ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తున్నదని వెల్లడించారు. ప్రధాని మోదీ తెలంగాణ సీఎం కేసీఆర్ కు ప్రజలు అతీతులుగా కనబడుతున్నారని, నాయకుల కంటే ప్రజలే గొప్ప వాళ్ళుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నదని వెల్లడించారు. ప్రజలు గొప్పవాళ్ళని మహాత్మా గాంధీ నుంచి మన్మోహన్ సింగ్ సోనియా గాంధీ వరకు నమ్ముతున్నారని అదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని కూడా



వివరించారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బలమైన ప్రభుత్వం వచ్చి ఉంటే తెలంగాణ ఆకాంక్షలు నెరవేరేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం తమదే అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కన్నా సంపదను పంచుకోవడంలోనే బీఆర్ఎస్ నేతలు పది సంవత్సరాలుగా నిమఘ్నమయ్యారం టూ విమర్శించారు. తాము సంపదను ప్రజలకు పంచి పెడతామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. నిన్న రాత్రి సోనియా గాంధీ తనకు ఫోన్ చేసి ఎక్కడ ఉన్నావ్ అని అడగగా హైదరాబాదులో ఉన్నానని రేపు ఉదయం భట్టి విక్రమార్క నియోజకవర్గం వెళ్తున్నానని చెప్పగా తెలంగాణకు వెళ్లావు ఏం సందేశం ఇస్తావని అడిగినట్లు చెప్పారు. అప్పుడు ప్రియాంక బదులిస్తూ సత్యం మాత్రమే చెబుతానని తన తల్లితో అన్నట్లు ప్రజలతో పంచుకున్నారు. అప్పుడు సోనియా స్పందిస్తూ హామీలు ఇవ్వడం కాదు.. దానిని అమలు చేసేందుకు కృషి చేయాలని తనతో చెప్పిన సంభాషణను సభకు వచ్చిన ప్రజలతో పంచుకున్నారు. బీఆర్ఎస్ సర్కార్ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశంలో ప్రజలే నాయకులు అంటూ కీర్తించారు. కాంగ్రెస్ గ్యారెంటీల్లో చెప్పిన హామీలన్నీ అమలు చేసి తీరతాం అన్నారు. పెరిగిన ధరలు, నిరుద్యోగ సమస్య, ఏ పని చేయాలన్నా లంచాలు, అవినీతితో ప్రజలు విసిగిపోయారన్నారు. అలాగే తెలంగాణలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. రుణమాఫీ చేస్తామని రైతులను బీఆర్ఎస్ మోసం చేసిందని ఆరోపించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరను ఇవ్వడంలో విఫలమైందన్నారు. పేపర్ల లీకులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తమ బిడ్డ భవిష్యత్తు ఏంటా అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్లతో పాటూ ఇప్పటి వరకూ పెండింగ్‌లో ఉన్న సర్కార్ కొలువులన్నింటినీ భర్తీ చేస్తామన్నారు. తెలంగాణ యువత బాధలు కేసీఆర్‌కి పట్టవు అంటూ విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసమే సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందన్నారు.

రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు కింద రూ.10లక్షలు వైద్య సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. చత్తీస్గఢ్ కర్నాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 24 గంటల్లోనే మంత్రి మండల సమావేశం ఏర్పాటు చేసి ఇచ్చిన గ్యారెంటీ ల హామీల అమలు కోసం క్యాబినెట్ తీర్మానం చేసి సంతకాలు చేసిందన్నారు. చత్తీస్గఢ్ రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల రైతుల ఖాతాలో డబ్బులు వేస్తున్నదని వివరించారు. రాజస్థాన్లో పేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేస్తున్నామని వెల్లడించారు. చత్తీస్గఢ్ లో నిరుద్యోగ సమస్య అతి తక్కువగా ఉందన్నారు. చత్తీస్గఢ్ కర్ణాటక రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను అమలు చేసినట్టుగానే తెలంగాణలో ప్రజల సంపదను ప్రజలకు పంచడానికి ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని, తాము మాటలు చెప్పే వాళ్ళం కాదని చెప్పి దానిని కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ పాలనలో పడిన కష్టాలు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**పాదయాత్ర చేసిన భట్టికి అభినందనలు..:** దేశ ఐక్యత కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన స్ఫూర్తితో తెలంగాణలో ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేయడం చాలా సంతోషం ఎందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. రాహుల్ గాంధీ భట్టి విక్రమార్క ఇద్దరూ ప్రజల కోసమే పాదయాత్ర చేశారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి నియోజకవర్గం మధిరకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## నాయకుడు ఎలా ఉండాలో నేను చూపించా..



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మీకు ఊహ వచ్చినప్పటినుండి, ఎంతో మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులను చూశారు, ఏ ఒక్కరైనా మన గ్రామాల్లో గుడిసె, బడిక, పేదలకు సహాయం చేశారా ఒక్కసారి ఆలోచించండి.. నాయకుడు అంటే ఎలా ఉండాలో నేను చేసి చూపించాలి... నిత్యం క్యాంప్ కార్యాలయంలో మీకు అందుబాటులో ఉన్నా, నేనే కాకుండా, నా భార్య, పిల్లలు మీలో ఒక్కరిగా ఉన్నాం.. అని పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకం అందని గడప లేదు, కందాళ ఉపేందర్ రెడ్డి తొక్కని గడప లేదని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన కందాళ కు వివిధ గ్రామాలలో గజమాలతో స్వాగతం పలికిన కూసుమంచి గ్రామస్తులు.. కూసుమంచిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ఖమ్మంరూరల్ మండలం రెడ్డిపల్లి, పల్లగూడెం, గోళ్ళపాడు ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రంలో ప్రతి పల్లెను అభివృద్ధి పరుగులు పెట్టించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే. నేను అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా పని చేశా.. నేను నీతివంతమైన పాలన చేశా అన్నారు. నేను ఎవరి మీద ఏనాడు కేసులు పెట్టించలేదు ఎవరిని ఇబ్బంది పెట్టలేదన్నారు. ఒకరు మంత్రిగా, ఒకరు యంపీగా ఉండి ఏమి అభివృద్ధి చేశారో చెప్పండి.. మాయమాటలు చెపుతూ తిరుగుతున్నారు మీరు నమ్మి మోసపోకండి.. కాంగ్రెస్ వాళ్లు నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు.. కాంగ్రెస్ నాయకులు ఎవరైనా నాకు ఒక్క రూపాయి ఇచ్చినా నేను తీసుకున్న నిరూపించండి ఇప్పుడే ఎన్నికల ప్రచారం నుంచి వెళ్లి పోతా... కాంగ్రెస్ వాళ్లు అబద్దాలు మాట్లాడుతున్నారు,ప్రజలువస్తావాలు తెలుసుకోండి.. బందీ పోటు దొంగ పాలేరులో చొరబడి శాంతి భద్రతలు లోపించాయ్ అంటున్నారు.. పిచ్చి మాటలను, ప్రేరాపణలు మానుకొండి మీరు చేసేది చెప్పుకొండని తెలిపారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల కారు గుర్తుపై ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి తెలిపారు.



# ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం

- మళ్లీ అధికారంలోకి రాగానే వారికోసం ఇల్లు నిర్మిస్తాం
- ఆటో కార్మికుల కృతజ్ఞత సభలో మంత్రి కేటీఆర్
- కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరాకేనని ధ్వజం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మళ్లీ అధికారంలోకి వచ్చాక ఆటో డ్రైవర్ల కోసం ఇల్లు నిర్మిస్తామని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని భరోసా కార్యనిర్వాహక అధ్యక్షుడు మంత్రి కేటీఆర్ తెలిపారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్లో శుక్రవారం ఆటో కార్మికుల కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు 55 ఏళ్ల పాలించిన కాంగ్రెస్ పార్టీకి మళ్ళీ అధికారం కట్టబెడితే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. "రాష్ట్రంలో నిరుద్యోగం ఎక్కువైంది అంటున్నారు నిజానికి నిరుద్యోగం ఎక్కువైంది కాంగ్రెస్



పార్టీలో పదేళ్ల తెలంగాణలో 1,60,082 ఉద్యోగాలు కల్పించాం ఇంతకంటే ఎక్కువ కొలువులు ఇచ్చిన రాష్ట్రాన్ని

రాహుల్ గాంధీ చూపించగలరా? గత మ్యానిఫెస్టో చెప్పినవే కాకుండా చెప్పనివి అమలు చేశాం 24 గంటల కరెంటు ఇచ్చే స్థాయికి వచ్చాం ప్రతి ఇంటికి మంచినీరు అందుతుంది రాష్ట్రవ్యాప్తంగా భూములు ధరలు పెరిగాయి ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వచ్చింది తెలంగాణకు పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి దాంతో సంపద పెరిగింది ఆ సంపదను సంక్షేమ కార్యక్రమాల రూపంలో పేదలకు కేసీఆర్ పంచుతున్నారు ఆటో డ్రైవర్ల కోసం రూపాయలు ఐదు లక్షలు ప్రమాద బీమా పథకం అమలు అవుతుంది ఆరు నెలలకో మంత్రి మారితే పెట్టుబడులు పెట్టేందుకుఎవరు ముందుకు రారు. ఇంట్లో ఆడ బిడ్డకు పెళ్ళి చేసేందుకు 100 విధాలుగా ఆలోచిస్తాం అలాంటిది రాష్ట్రాన్ని ఎవరు పడితే వారి చేతిలో పెడతామా... కాంగ్రెసులో 11 మంది నాయకులు ముఖ్యమంత్రి పదవికి సిద్ధంగా ఉన్నారు కొత్త దుస్తులు కుట్టించుకున్నారు. అధికారం కోసం రక్తం రుచి మరిగిన పులుల ఎదురుచూస్తున్నారు దయచేసి జాగ్రత్తగా ఆలోచించండి ఒక్కసారి తప్పు చేస్తే ఐదేళ్లు భరించాల్సిందే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# వైరా మున్సిపాలిటీ 7, 8వ వార్డులో మదన్‌లాల్ ప్రచారం

- నిండు నీళ్ళ బిందెలతో గడప గడపలో మహిళలు స్వాగతం

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7, 8వ వార్డులలో శనివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్‌ను పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ ప్రచారంలో పలు పార్టీలకు చెందిన వారు మదన్‌లాల్ సమక్షంలో పార్టీలో చేరారు. ప్రచార పర్వంలో అడుగడుగున మదన్‌లాల్‌కు ప్రజలు మద్దతు తెలిపారు. 8వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న మదన్‌లాల్‌కు వార్డులోని మహిళలు నిండు త్రాగునీరు బిందెలతో గడపగడప వద్ద నుంచొని పూలతో రోడ్లపై పాదాభివందనం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చి ప్రతి ఇంటికి నాలా ద్వారా త్రాగునీరు అందిస్తున్నారని ఇలా త్రాగునీరు అందించడం ద్వారా మహిళలు కష్టాలు తొలగిపోయాయని అన్నారు.మదన్ లాల్ గెలుపు ప్రతి ఒక్కరికి ఎంతో మలుపుని ఆయన గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని మహిళలు తెలిపారు. మదన్ అన్న రాకతో ఒక్కసారిగా ఎనిమిదో వార్డులో జనసంద్రంగా మారింది ప్రతి ఇంట మా అన్న మదనన్న అంటూ నిండు నీళ్ల బిందెలతో రోడ్లపై పాదాభివందనం చేస్తూ స్వాగతం పలకటం చూసిన మదన్ లాల్ నా అక్క చెలెల్లు ఇలాంటి స్వాగతం పలకడానికి చూసి మాట్లాడుతూ సమయంలో భావోద్వేయనికి గురయ్యారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించవలసిన చాలా ఉన్నాయని అవి అన్నీ కూడా కేవలం బిఆర్‌తో సాధ్యమని అన్నారు .ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి మీరు నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని మదనాలు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 'స్మార్ట్'గా అవగాహన..

## స్మార్ట్ కిడ్జ్‌లో ఓటు అవగాహన ర్యాలీ..

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ఫ్లాకార్డులతో ఈ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి చిన్నారులు నిర్వహించిన ఈ ర్యాలీ నగర పురవీధులలో ఓటర్లకు అవగాహన కల్పించేలా ప్రదర్శన జరిపారు. తొలుత పాఠశాల చిన్నారులు ఓటు ఆన్ నవంబర్ 30 అనే అక్షరాల ఆకారంలో కూర్చొని ప్రత్యేక ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ ర్యాలీని ప్రారంభించిన పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ ఓటు వజ్రాయుధమని సమాజ గతిని మార్చే ఆయుధం ఓటు హక్కుకు ఉందన్నారు.ఈ నెల 30న జరిగే ఓట్ల పండుగలో ఓటర్లందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









## వైరా మున్సిపాలిటీ పరిధిలో 90 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మదన్‌లాల్

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా మున్సిపాలిటీ పరిధిలో 1 వార్డు లో కాంగ్రెస్ పార్టీ నుండి 40 కుటుంబాలు అ వార్డు కౌన్సిలర్ మరికంటి డేడి కుమారి ఆధ్వర్యంలో బీఆర్ యస్ లో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో చేరిక.మున్సిపాలిటీ పరిధిలో 7 వార్డు లో నాజిమా ,కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 50 కుటుంబాలు బీఆర్ యస్ లో చేరారు.ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ వారికి కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమం అభివృద్ధి పథకాలు అమలు చూసి బీఆర్ యస్ పార్టీ లో చేరిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.మన రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కేసీఆర్ ధ్యేయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## జెట్పీటీసీ ప్రియాంక-రామకృష్ణ నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎంపీ నామ..

- నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ నామ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని జీఎంఆర్ ఫంక్షన్ హాలులో శనివారం రఘునాథ పాలెం జెట్పీటీసీ మాలోత్ ప్రియాంక–రామకృష్ణ నిశ్చితార్థ వేడుకలు జరగగా, బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపి, దీవెనలు అందజేశారు. ఈ సందర్భంగా వధూవరుల కుటుంబ సభ్యులతో కూడా నామ మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, శుభాశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో బోయినపల్లి కృష్ణమూర్తి, చిత్తారు సింహాద్రి యాదవ్, నామ సేవా సమితి నుంచి పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తో పాటు నూతన వధూవరుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# వందమంది కేసీఆర్‌లు వచ్చినా మధిర గేటును తాకలేరు

- కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క కౌంటర్
- మధిర కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో కేసీఆర్‌పై భట్టి విక్రమార్క ఫైర్
- 78 స్థానాల్లో కాంగ్రెస్ అఖండ విజయం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

వందమంది కేసీఆర్‌లు వచ్చినా మధిర గేటును కూడా తాక లేరని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం మధిరలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మధిర పోరాటాల గడ్డ. కేసీఆర్ మొన్న ఇక్కడ సభ పెట్టి ఇక్కడ భట్టి విక్రమార్క గెలవడని చెప్పారు. ఒక్క కేసీఆర్ కాదు వందమంది కేసీఆర్‌లు వచ్చినా మధిర గేటును కూడా తాకలేరు. కెసిఆర్ ఖబర్దార్. మధిరలో 50వేల మెజార్టీతో గెలుస్తా. కేసీఆర్, కేటీఆర్ ఉడత ఊపులకు మధిర ప్రజలు భయపడరు' అని దీటుగా బదులిచ్చారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలందరికీ ఇండ్లు ఉద్యోగాలు ఇంటి స్థలాలు నీళ్లు వస్తాయని ఆశపడ్డాం కానీ 10 సంవత్సరాలుగా ప్రజల సంపదలు టిఆర్ఎస్ పాలకులు ప్రజలకు దక్కకుండా పందికొక్కుల్లాగా తిని అన్యాయం చేశారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్యన జరుగుతున్నాయని ఈ ఎన్నికల్లో దొరలు ఓడి ప్రజలు గెలవాలని అన్నారు. ప్రజల సంపదను దోపిడీ చేస్తున్న దొరల ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచి ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి ప్రభంజనంలో వీస్తున్నదని 78 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుస్తున్నారని వెల్లడించారు. మధిర నియోజకవర్గం ప్రజలు ఈ రాష్ట్రానికి దశా దిశా దిక్సూచిగా నిలిచి రాబోయే ప్రభుత్వంలో కీలక భూమిక పోషించే వ్యక్తిని, వేసిన ఓటుకు విలువ తీసుకొచ్చే వారిని ఎన్నుకుంటారని చెప్పారు. మధిర ప్రజలు వేసే ఓటు ఈ రాష్ట్రానికి ఉద్యోగం ఇచ్చేదిగా ఉండాలని, రైతులకు మద్దతు ధర నిర్ణయించేదిగా ఉండాలన్నారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశానని చెప్పారు ఈ పాదయాత్రలో ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆరు గ్యారెంటీ ల హామీలను తీసుకువచ్చామని వివరించారు. అలాగే ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేమి చేస్తుందో వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే కాంగ్రెస్‌కే ఓటాయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారం వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.



# వారంటీ లేని కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- విలువైన ఓటుతో అభివృద్ధి ప్రదాతను బలపర్చాలి
- పువ్వాడను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- పువ్వాడ విజయాన్ని కాంక్షిస్తూ చింతగుర్తిలో నిర్వహించిన ఎన్నికల సభలో పాల్గొన్న ఎంపీ నామ

ఖమ్మం, కెరటం న్యూస్:



వారంటీ లేని ఆరు గ్యారంటీలంటూ మాయ మాటలతో ప్రజల్ని మోసగిస్తున్న కాంగ్రెస్ కు విలువైన ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఖమ్మం పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాత్రి రఘునాథపాలెం మండలం చింతగుర్తి లో జరిగిన ఎన్నికల సభలో ఎంపీ నామ మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుకెంతో విలువుందని, అభివృద్ధి ఎవరు చేస్తున్నారో చూసి, ఓటును సరైన వారికి వేసి, ఓటు విలువను కాపాడాలని అన్నారు. దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి చేసిన కేసీఆర్ కు అండగా ఉండి, మూడోసారి సీఎం గా కేసీఆర్ ను చేసుకోవడంతో పాటు ఖమ్మంలో పువ్వాడ అజయ్ కుమార్ ను గెలిపించి, ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఖమ్మం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసిన పువ్వాడను అత్యధిక మెజార్టీతో దీవించాలన్నారు. పార్లమెంట్ లో ఎన్నడూ తెలంగాణా కు కాంగ్రెస్ సహకరించలేదన్నారు. తెలంగాణా గురించి ఏనాడు పట్టని కాంగ్రెస్ ఎన్నికలు రాగానే ఆరు గ్యారంటీలు గుర్తొచ్చాయని అన్నారు. వారి పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడం చాతగాని పథకాలు తెలంగాణా లో అమలు చేస్తామని ప్రజల్ని మభ్య పెడుతూ మోసం చేస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సర్పంచ్,దిశా సభ్యులు మెంటం రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరూ నాయక్,ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు బోయినపల్లి కృష్ణ మూర్తి, చిత్తారు సింహాద్రి యాదవ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకటేశ్వర్లు, మంద నర్సింహా రావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.